క్లుప్తంగా

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న గుడ్ హెల్ప్ ప్రతినిధి రమేష్

పీసీపల్లి: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమిన కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధి రమేష్ అన్నారు. మహిళా సమానత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుదేవారిపాలెంలో న్యాయ సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల వద్ద చిన్న వయసులోనే గర్భదారణ జరిగి అమ్మాయిల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. విద్యా అవకాశాలు కోల్పోవడం వల్ల బాలికల భవిష్యత్ అంధకారంలో పడుతుందన్నారు. వీఆర్ఓ ఎస్కే ఇక్బాల్, మహిళా పోలీస్ సల్మా, ఏఎస్ఎం శ్రావణి, బాబు, ధనరాజ్, శివ పాల్గొన్నారు.

రెండు పాఠశాలల ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న డైట్ లెక్చరర్ శివప్రసాద్‌రెడ్డి

హనుమంతునిపాడు: మండలంలోని రెండు పాఠశాలలను డైట్ పరిశీలకులు తనిఖీ చేశారు. డైట్ లెక్చరర్ పరిశీలడు శివప్రసాద్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హాజీపురం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో తెలుగు, ఆంగ్లం చదివించారు. సీ, డీ గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలతో సామర్థ్యాలు పెంచాలని సూచించారు. అనంతరం మౌలిక వసతులు పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటశాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆయన వెంట ఎంఈఓ జి.పెద్దిరాజు, కాంప్లెక్స్‌చైర్మన్ నరిసింహారావు, హెచ్‌ఎంలు, సీఆర్‌పీ ఉన్నారు.

మదర్‌థెరిస్సా సేవలు ఎనలేనివి




మదర్‌థెరిసా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

సీఎస్‌పురం(పామూరు): మానవాళికి మదర్ థెరిస్సా చేసిన సేవలు ఎనలేనివని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్ అన్నారు. మదర్‌థెరిస్సా 115 జయంతి వేడుకలు మంగళవారం మండలంలోని శీలంవారిపల్లె కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పేదల సేవలో తరించిన మానవతా మూర్తి, జీవితాన్ని అభాగ్యుల కోసం త్యాగం చేసిన త్యాగమూర్తి మదన్ థెరిస్సా అన్నారు. భారతరత్న, పద్మశ్రీ, నోబుల్ బహుమతి పొందిన మహోన్నత మూర్తిని మదర్‌థెరిస్సా అని, యువత ఆమె స్ఫూర్తితో సేవాభావం కలిగి ఉండాలన్నారు.

రైతులు పంటలు నమోదు చేయించుకోవాలి

పొన్నలూరు: ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే పంటల వివరాలను రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేయించుకోవాలని ఏఓ రాము అన్నారు. మండలంలోని చెన్నిపాడు, బోగనంపాడు గ్రామాల్లో మంగళవారం పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు ఉద్యాన పంటలైన మామిడి, జామ, సపోట, నిమ్మ, దానిమ్మ వంటి పంటలను సాగు చేయడానికి 90 శాతం రాయితీ కల్పిస్తారన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సాగు చేసే పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. వరి పంట ఎకరానికి రూ.860, కంది రూ.430, సజ్జ రూ.156, మినుము రూ.205, నువ్వులు రూ.180, యర్ర మిరపకు రూ.4500 ఇన్సూరెన్స్ చెల్లించాలన్నారు. అనంతరం వ్యవసాయ కరపత్రాలను పంపిణీ చేశారు. వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఆట వస్తువుల అందజేత



ఆట వస్తువులు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి

టంగుటూరు: మండలంలోని తూర్పునాయుడుపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సుధారాణి పాఠశాల విద్యార్థులకు రూ.10 వేల విలువైన ఆటవస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- జాబ్‌కార్డులు ఉన్న వారందరికీ పనులు కల్పించాలి
- ఉపాధి పనులు, కొలతలు, చెల్లింపుల్లో రూ.74.82 లక్షల మేర వ్యత్యాసం
- సిబ్బంది నుంచి రూ.5.75 లక్షల మేర రికవరీకి ఆదేశం
- డ్వామా పీడీ జోసఫ్‌కుమార్



సామాజిక తనిఖీ ప్రజావేదికలో నిధుల వినియోగంపై చర్చిస్తున్న డ్వామా పీడీ జోసఫ్‌కుమార్

పామూరు:

ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 17వ ప్రజావేదిక కార్యక్రమం స్థానిక ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో 2024–25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులు, కొలతలు, బిల్లు చెల్లింపులు తదితర పనుల్లో మొత్తం రూ.74.82 లక్షల మేర వ్యత్యాసాలు గుర్తించినట్లు డీఆర్పీలు ఉపాధి ప్రజావేదికలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖర్చు చేసిన రూ.14.58 కోట్ల వివరాలపై ప్రజావేదికలో డీఆర్‌పీలు వివరించారు. వీటిలో మొత్తం 601 పనులలకు సంబంధించి కూలీలకు రూ.7,25,28,841 మెటీరియల్‌కింద రూ..36,30,618 ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధి పనుల్లో సుమారు రూ.74.82 లక్షల విలువైన పనులు తేడాలు ఉన్నట్లు డీఆర్పీ టీంలు గుర్తించగా పీడీ రూ.5.78 లక్షలు సిబ్బంది రికవరీ చెల్లించాలని రికార్డుల్లో నమోదు చేశారు. అదేవిధంగా సిబ్బందికి రూ.80 వేల మేర జరిమానా విధించారు. కూలీల చెల్లింపుల్లో అధికంగా రు.65 లక్షల మేర చెల్లింపుల్లో తేడాలు గుర్తించారు. ఉపాధి పథకం కింద నాటి పెంపకం చేసిన మొక్కల్లో రూ.9.30 లక్షల విలువచేసే మొక్కలు ఎండిపోయాయని విచారణలో తేలిందని, ఎండిపోయిన మొక్కల స్థానంలో తక్షణం మళ్లీ మొక్కలు నాటాలని ఆదేశించారు. మండలంలోని వీరబద్రాపురం, తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీల్లో మృతులు పనిచేసినట్లు మస్టర్లు వేసినట్లు గుర్తించినట్లు సభలో డీఆర్పీలు వివరించారు. క్షేత్రస్థాయిలో కూలీలు చేసిన పనులను టీఏలు పరిశీలించకుండా రికార్డుల్లో నమోదు చేసి బిల్లుల చెల్లింపుకు సిఫార్సు చేస్తున్నట్లు విచారణలో బహిర్గతమైందని డీఆర్పీలు ప్రజావేదికలో పేర్కొన్నారు. పీడీ జోసఫ్ కుమార్ మాట్లాడుతూ పండ్లతోటల పెంపకం రైతులకు, మినీగోకులాలకు సంబంధించి బిల్లుల చెల్లింపులో అలసత్వం వహిస్తే సహించేది లేదని, బిల్లుల కోసం పదేపదే తిప్పుకోవడం ఏంటని, తీరుమార్చుకుని బిల్లులు చెల్లించాలని లేకుంటే బాధ్యులను విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. అసంపూర్తిగా ఉన్న పనులను తక్షణం పూర్తిచేసి రికార్డుల్లో నమోదుచేయాలని ఆదేశించారు. టీఏలు, ఎఫ్ఏలు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఉపాధి పనుల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలకు ఉపేక్షించేదిలేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ నాగరాజు, ఎస్టీయం కొండయ్య, ఏపీఓ బి.మాల్యాద్రి, డీఆర్‌పీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



టంగుటూరులో తనిఖీలు చేస్తున్న అధికారుల బృందం



కొండపిలో తనిఖీ చేస్తున్న అధికారులు



ఎరువుల దుకాణాలు పరిశీలిస్తున్న తహశీల్దార్ మురళి

టంగుటూరు: ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఆంజనేయులు అన్నారు. తహసీల్దార్ ఆంజనేయులు, వ్యవసాయాధికారి యుగంధర్‌రెడ్డి, పోలీస్ శాఖ స్పెషల్ టీంగా ఏర్పడి టంగుటూరులోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లోని యూరియా నిల్వలు పరిశీలించారు. ఎరువులను కచ్చితంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు విక్రయించాలని డీలర్లకు ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొండపి: మండలంలోని ఎరువుల దుకాణాలను తహసీల్దార్ శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి మాల్యాద్రి తనిఖీలు చేశారు. యూరియా కొరత లేకుండా చూడాలని డీలర్లకు సూచించారు. అందుబాటులో ఉన్న యూరియాను కేవలం రైతులకే సరఫరా చేయాలని, కృత్రిమ కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డీలర్ల వద్ద ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని సూచించారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలతో పాటు దుకాణ లైసెన్స్ రద్దు చేస్తామని తహశీల్దార్ పి. మురళి ఎరువుల దుకాణదారులను హెచ్చరించారు. జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలో మంగళవారం మండల మానిటరింగ్ కమిటీ సభ్యులు తహశీల్దార్, వ్యవసాయాధికారి ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేశారు. తహశీల్దార్ మురళి మాట్లాడుతూ ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ చేస్తే లైసెన్స్ రద్దు చేయటంతో పాటు క్రిమినల్ కేసు బనాయిస్తామని హెచ్చరించారు. దుకాణాల్లోని ఎరువుల స్టాక్ రిజిష్టర్, నిల్వలను తనిఖీ చేశారు. ఏఓ కాశీవిశ్వనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలోని నారాయిపల్లి, వీరరాంపురం, వేములపాడులోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరావలి, వ్యవసాయాధికారి రవికుమార్‌లు తనిఖీలు చేశారు. ఈసందర్భంగా రికార్డులు పరిశీలించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డీటీ సీహెచ్ రాజేష్, ఆర్ఐ కృష్ణ చైతన్య, వీఆర్వో కాశయ్య, షేక్ రసూల్ పాల్గొన్నారు.

మర్రిపూడి: ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే దుకాణాలపై కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేస్తామని వ్యవసాయాధికారి సీసెచ్ వెంకటేష్ హెచ్చరించారు. స్థానికంగా ఎరువులు, పురుగుమందుల దుకాణాన్ని తహసీల్దార్ జనార్దన్‌తో కలిసి తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించి అక్రమంగా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.




వేములపాడులో షాపును తనిఖీ చేస్తున్న అధికారులు



పామూరులో ఎరువుల గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

పామూరు: పామూరులోని పలు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ శ్రీనివాస ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి రికార్డులకు, స్టాక్‌కు తేడా ఉండటంతో రూ.5,88,920 విలువైన 31.29 మెట్రిక్ టన్నుల స్టాక్‌ను సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేశారు. ముప్పసాని ఎరువుల దుకాణం తనిఖీ చేసి రూ.2,44,762 విలువైన 29.25 మెట్రిక్ టన్నుల స్టాక్‌ను సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవిబాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, విజిలెన్స్ తహసీల్దార్ పాల్, తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, ఏఓ టి.అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను కలిసిన దద్దాల



వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

– కనిగిరిరూరల్

బూచేపల్లి వెంకాయమ్మకు శుభాకాంక్షలు



బూచేపల్లి వెంకాయమ్మకు శుభాకాంక్షలు చెబుతున్న దద్దాల, నేతలు

కనిగిరిరూరల్: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు పార్టీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దర్శి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని, బూచేపల్లి వెంకాయమ్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీసీపల్లి మండల అధ్యక్షుడు జి.బొగ్రారెడ్డి, ఓకేరెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, మూలే రాజశేఖరరెడ్డి, పాత కొట్టు పిచ్చిరెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలాగే జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ, పార్టీ కనిగిరి మండల అధ్యక్షుడు మడతల కస్తూరిరెడ్డిలు బూచేపల్లి వెంకాయమ్మకు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట పార్టీ వైద్యవిభాగం నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు ముల్లంగి శ్రీహరిరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు



ఆదిమూలపు సురేష్



దద్దాల నారాయణ యాదవ్

సింగరాయకొండ/కనిగిరిరూరల్: ప్రజలకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్, కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే, పార్టీ విశాఖపట్నం పార్లమెంటరీ ఇన్‌చార్జి కదిరి బాబురావు, రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్, చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి తదితరులు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. గణేశుని అనుగ్రహంతో విఘ్నాలు తొలిగిపోవాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

325 పొగాకు బేళ్లు తిరస్కరణ



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న అధికారులు

కొండపి: స్థానిక వేలం కేంద్రం పరిధిలో మంగళవారం నిర్వహించిన వేలంలో 325 పొగాకు బేళ్లను తిరస్కరించారు. కామేపల్లి, పచ్చవ గ్రామాలకు చెందిన రైతులు 1028 బేళ్లను తీసుకురాగా 703 బేళ్లను కొనుగోలుచేశారు. గరిష్ట ధర రూ.292, కనిష్ట ధర రూ.140, సరాసరి ధర రూ.218.08గా నమోదైంది. వేలంలో 36 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

టంగుటూరు: పచ్చిరొట్ట విత్తనాలతో భూమి సారవంతమై నాణ్యమైన దిగుబడులు వస్తాయని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పొగాకు వేలంకేంద్రంలో గరిష్ట ధర రూ.291 పలికింది. వేలం కేంద్రానికి మల్లవరప్పాడు, శివపురం, గొర్లమిట్ట, మట్టిపాడు గ్రామాలకు చెందిన రైతులు 851 బేళ్లను తీసుకురాగా 616 బేళ్లను కొనుగోలు చేసి 235 బేళ్లను తిరస్కరించారు. కనిష్ట ధర రూ.141, సరాసరి ధర రూ.198.35 పలికింది. వేలంలో 40 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

అనుమతి మేరకే పొగాకు సాగు చేయాలి



రైతులతో మాట్లాడుతున్న ఏఎస్ సునీల్‌కుమార్

కొండపి: బోర్డు అనుమతించిన పరిమాణంలోనే పొగాకు సాగు చేయాలని వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్ అన్నారు. పొగాకు నారుమళ్ల పెంపకం, నియంత్రణపై నర్సరీ యజమానులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 2025–26 పంట కాలానికి 142 మిలియన్ కేజీల ఉత్పత్తికి అనుమతి ఇచ్చామన్నారు. గత ఏడాది అధిక పరిమాణంలో పండించిన పంట వల్ల రైతులు వేలంలో ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది బోర్డు నిర్ణయించిన పరిమితిలోనే సాగు చేయాలని సూచించారు. పొగాకు పంట నియంత్రణలో భాగంగా నర్సరీ దశ నుంచి అన్ని నియమ నిబంధనలు అమలు చేయడానికి పొగాకు బోర్డు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులంతా మంచి ఆరోగ్యవంతమైన పొగాకు నారు ఉత్పత్తి చేసి అంతర్జాతీయ విపణిలో భారతీయ పొగాకుకు బంగారు బాట వేయాలని కోరారు.

మొక్కల పరిశీలన

పీసీపల్లి: మండల పరిధిలోనే పెద యిర్లపాడు గ్రామంలో నాటిన మొక్కలను ఎంపీడీఓ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పొలంలో నక్రమంగా మొక్కలు నాటాలన్నారు. రైతులకు రానున్న కాలంలో అవి ఆదాయ వనరుగా మారతాయన్నారు. గ్రామంలో జరుగుతున్న స్వామిత్వ సర్వేను పరిశీలించారు. ఈయన వెంట ఏపీఓ కొండయ్య, టీఏ బాబురావు సిబ్బంది ఉన్నారు.

మట్టి విగ్రహాలనే వినియోగించాలి



వల్లూరులో మట్టి వినాయక విగ్రహాలు తయారు చేస్తున్న విద్యార్థులు



సీఎస్‌పురంలో మట్టి వినాయక విగ్రహాలు తయారీపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న హెచ్‌ఎం

సీఎస్‌పురం(పామూరు): మట్టిగణపతే మహాగణపతి అని మండలంలోని ఆనికాలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జె.భారతి అన్నారు. స్థానిక పాఠశాలలో పాఠశాలలోని విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీపై అవగాహన, ఆవశ్యకత, ప్రయోజనాలు వివరించారు. ఈసందర్భంగా 87 మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నారాయణం అలేఖ్య, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

టంగుటూరు: మండల పరిధిలోని వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మట్టి విగ్రహాలను ప్రోత్సహించే పర్యావరణ అనుకూల కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులే సొంతంగా మట్టి విగ్రహాలు తయారు చేసేలా ప్రోత్సహించామని ప్రధానోపాధ్యాయుడు మందాడి రమణయ్య అన్నారు. కార్యక్రమంలో ఇకో క్లబ్ ఉపాధ్యాయురాలు నివేదిత, ఉపాధ్యాయులు మహేశ్వరరావు, రఘు రామిరెడ్డి, వెంకటరావు, ఉపాధ్యాయులు నిర్మల, శేషమ్మ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యునిగా సయ్యద్ యాసీన్



సయ్యద్ యాసీన్

కనిగిరిరూరల్: సీపీఐ రాష్ట్ర సమితి సభ్యునిగా కనిగిరికి చెందిన సయ్యద్ యాసీన్ నియమితులయ్యారు. ఈమేరకు ఒంగోలులో జరిగిన రాష్ట్ర మహాసభల అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో యాసీన్ నియామకాన్ని ప్రకటించారు. ప్రస్తుతం సీపీఐ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శిగా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షునిగా ఉంటూ తాజాగా ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యునిగా నియమితులయ్యారు. సయ్యద్ యాసీన్ నియాకంపై పార్టీ శ్రేణులు, పలువురు పట్టణ ప్రముఖులు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్ర వాదులు, కార్మిక, కర్షక వర్గాలు అభినందించారు.

ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ బి.కేశవర్ధన్‌రెడ్డి

కనిగిరిరూరల్: ప్రతి ఒక్కరూ ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని ఆర్డీఓ, ఎన్నికల నమోదు అధికారి బి.కేశవర్ధన్‌రెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలలో ఎటువంటి తప్పులు లేకుండా సరిచేస్తామన్నారు. 18 ఏళ్లు నిండిన వారు కొత్తగా ఓట్లు నమోదు చేసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు అంశాలను సమస్యలను ఎన్నికల నమోదు అధికారి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, వివిధ పార్టీల నాయకులు కె.రవిచంద్ర, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, డి. సుబ్బారెడ్డి, ఎన్ వెంకటేశ్వర్లు, తమ్మినేని శ్రీనివాసులరెడ్డి, వేల్పుల రాజశేఖర్, ఎస్కే నజీర్ బాషా పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి 250 మంది హాజరు



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న విద్యాశాఖ అధికారులు

కనిగిరిరూరల్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య దివ్యాంగ నిర్ధారణ పరీక్షల శిబిరానికి 250 మంది విద్యార్థులు హాజరయ్యారు. వైద్య శిబిరాన్ని జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త పి.నాగేంద్రనాయక్ ప్రారంభించారు. అలెంకో వైద్యులు డాక్టర్ సతేందర్ పటేల్, డాక్టర్ జనార్దన్ సబర్వాల్‌లు వైద్య శిబిరంలో పరీక్షలు చేసి ఉపకరణాలు ధృవీకరించారు. అనంతరం హెచ్‌ఎం, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ జి.సంజీవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు కరుణకుమారి, యుపీ నారాయణరెడ్డి, జి.సంజీవి, డీవీ సుబ్బారావు, ఐఈఆర్పీలు సైమన్, సుకవిత, గోపాలకృష్ణ, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.